క్లుప్తంగా

పాలకేంద్రం ప్రారంభం

లోకేశ్వరం: రైతులు పశుపోషణపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని నర్సింహనగర్ తండాలో విజయ డెయిరీ పాల కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి మేనేజర్ గజ్జారాం, సూపర్‌వైజర్ రమేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన మొర్రిగూడెం గ్రామస్తులు

కడెం: కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకుడు తుమ్మల మల్లేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దబెల్లాల్ పంచాయతీ పరిధిలోని మొర్రిగూడెం గ్రామానికి చెందిన పలువురు మల్లేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వాజీద్ ఖాన్, భూషణం, బబ్లూ, రాజన్న, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

పెంబి: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో సరిత అన్నారు. మంగళవారం మండలంలోని నాగాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో అందించే చిరుధాన్యాలతో కలిగే ప్రయోజనాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ చిత్రకళ ఉన్నారు.

ఫోన్ అప్పగింత

నిర్మల్‌టౌన్: పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి బాధితురాలకు అప్పగించినట్లు పట్టణ సీఐ మల్లేశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని షేక్ సబ్ పేట్‌కు చెందిన షేక్ పర్వీన్ ఈనెల 2న నిర్మల్ బస్టాండ్ సమీపంలో ఫోన్ పోగొట్టుకుంది. దీంతో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు కొత్తగా వచ్చిన సీఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి ఫోన్‌ను రికవరీ చేసి మంగళవారం బాధితురాలికి అప్పగించారు. కానిస్టేబుళ్లు మన్సూర్, రాజశేఖర్‌ను సీఐ అభినందించారు.

ఫుట్‌పాత్ పనులు పరిశీలన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని డాక్టర్స్ లైన్ ప్రాంతంలో జరుగుతున్న ఫుట్‌పాత్ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. అంబేద్కర్‌చౌక్ నుంచి గాజులపేట్ చౌరస్తా వరకు రూ.2 కోట్లతో ఫుట్‌పాత్ పనులు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. వారి వెంట ఏఈ హరిభువన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో దిగుబడి

ఖానాపూర్: నేలలో సారం పెరిగేందుకు రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి పచ్చిరొట్ట ఎరువులు వినియోగిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ చిన్నయ్య అన్నారు. మంగళవారం మండలంలోని సింగాపూర్‌లో రైతులకు పచ్చిరొట్ట ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. సిబ్బంది సంధ్యారాణి, సర్పంచ్ రామకృష్ణ, రైతులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వీఆర్‌ఏలు

కడెం/ఖానాపూర్: ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వీఆర్‌ఏల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేఖానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. మంగళవారం పట్టణంలోని తన నివాసానికి ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల వీఆర్‌ఏలు వారి కుటుంబీకులతో వెళ్లి ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈనెల 17న సీఎం కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో నిర్వహించే సమావేశంలో వీఆర్‌ఏల సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. వీఆర్‌ఏలు నువ్వుల రాజన్న, ఫిరోజ్, శ్రీనివాస్, బుచ్చన్న, శ్రీను, చంద్రమౌళి, కవిత తదితరులు ఉన్నారు.

ఆయిల్‌పాం సాగు చేయాలి

సారంగపూర్: రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఆయిల్‌పాం సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోపాల్‌పేట్ రైతువేదికలో రైతులకు మంగళవారం ఆయిల్‌పాం సాగుపై అవగాహన కల్పించారు. సాగు చేయాలనుకునే రైతులు పట్టాపాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్, బ్యాంకు ఖాతాల జిరాక్సులతోపాటు పాస్ ఫొటోను సంబంధిత ఏఈఓలకు అందజేయాలని పేర్కొన్నారు. ఏఈఓ లక్ష్మి, గోపాలపేట్ సర్పంచ్ లింగవ్వ, ఆయిల్‌పాం మండల అధికారి మనోజ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

తానూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ నాయకులు మోహన్‌రావుపటేల్.. కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని బోసిలో ఇంటింటా తిరుగుతూ బీజేపీ పథకాలను వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోస్లే గోపాల్‌రావుపటేల్, చక్రధర్‌పటేల్, రమేశ్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

‘రేషన్’ గోస తీరేదెన్నడు?

- గిరి గ్రామాల్లో కానరాని దుకాణాలు
- కిలోమీటర్ల దూరం నడిచి సరుకులు తెచ్చుకుంటున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు



వర్షాకాలంలో వాగులోంచి తెప్పలపై సరుకులు తెచ్చుకుంటున్న యాపలగూడ వాసులు

దస్తురాబాద్: రేషన్ బియ్యం తెచ్చుకునేందుకు అడవిబిడ్డలు పడరాని పాట్లు పడుతున్నారు. తమ ఊర్లో రేషన్ దుకాణం లేకపోవడంతో కిలోమీటర్ల దూరం నడిచి సరుకులు తెచ్చుకుంటున్నారు. ఇక వర్షాకాలంలోనైతే వాగులు, వంకలు దాటాల్సిందే. మరోవైపు ఆ సమయంలో రేషన్ డీలర్ లేకున్నా.. నెట్‌వర్క్ సమస్యలు తలెత్తినా తమకు రోజంతా వృథా అవుతుందని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు జిల్లాలోని పెంబి, కడెం, దస్తురాబాద్ మండలాల్లోని గిరిజనులు పడుతున్న ఇబ్బందులపై ప్రత్యేక కథనం..

పెంబి మండలంలో..

పెంబి మండలంలో 24పంచాయతీలుండగా మరో 53 అనుబంధ గ్రామాలున్నాయి. ఈ మండలంలో కేవలం 13 రేషన్ దుకాణాలు మాత్రమే ఉన్నాయి. మండలంలోని ఆయా గ్రామల్లో రేషన్‌కార్డులు 4,053 ఉండగా.. వాటిలో అంత్యోదయ కార్డులు 383, తెలుపు రేషన్‌కార్డులు 3,670 ఉన్నాయి. అంత్యోదయ కార్డు ఉంటే 35 కిలోలు, తెల్లరేషన్‌కార్డులో ఉన్న సభ్యులు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం అందిస్తారు.

పెంబి మండలంలోని షెట్‌పల్లి పంచాయతీ పరిధిలోని యాపల్‌గూడ, రాంనగర్, నాయకపుగూడ, సత్తుగూడకు చెందిన ఆదివాసీలు రేషన్ సరుకులు పొందాలంటే ఆరు కిలోమీటర్లు నడిచి కడెం వాగు దాటి వచ్చి షెట్‌పల్లి గ్రామపంచాయతీలో రేషన్ సరుకులు పొందుతున్నారు. పెంబి మండలంలోని వాసపల్లి పంచాయతీలోని దోందారి, చాకీరాల గ్రామాల ఆదివాసీలు ఏడు కిలోమీటర్లు నడిచి వాసపల్లి పంచాయతీలలో రేషన్ సరుకులు తీసుకుంటున్నారు.

దస్తురాబాద్ మండలంలో..

దస్తురాబాద్‌లో 13 పంచాయతీలుండగా వాటి పరిధిలో మరో 10 అనుబంధ గ్రామాలున్నాయి. మండలవ్యాప్తంగా 11 రేషన్ దుకాణాలు ఉన్నాయి. మండలంలో రేషన్ కార్డులు 5,154 ఉండగా ఇందులో తెలుపుకార్డులు 4,850, అంత్యోదయ కార్డులు 304 వరకు ఉన్నాయి. మండలంలో దేవునిగూడెం, గొడిసీర్యాల గోండుగూడ,బుత్కూర్ గ్రామపంచాతీలోని రాంపూర్, మున్యాల గ్రామపంచాయతీలోని పెద్దూర్ గ్రామాలలో రేషన్ సరుకులు పొందాలంటే తమ పంచాయతీలకు కాలినడకన వెళ్లాల్సి వస్తుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

కడెం మండలంలో..

కడెం మండలంలో 28 పంచాయతీలుండగా మరో 29 అనుబంధ గ్రామాలున్నాయి. 26 రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేస్తున్నారు. మండలంలో రేషన్‌కార్డులు 11,216 ఉండగా అందులో తెలుపుకార్డులు 10,474, అంత్యోదయ కార్డులు 742 ఉన్నాయి. నచ్చనఎల్లాపూర్ పంచాయతీలోని పెత్తార్పు, కొండుకూర్ గ్రామపంచాయతీలోని పాత కొండుకూర్, అల్లంపల్లి పంచాయతీలోని బాబానాయక్, పాలరేగడి, అద్దల తిమ్మాపూర్ గ్రామాల ప్రజలు.. ఇబ్బందులు పడుతూ అల్లంపల్లి వెళ్లి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నారు.

ఏడు కిలోమీటర్లు నడిచి తెచ్చుకుంటున్నాం



మా గ్రామంలో రేషన్ దుకాణం లేకపోవడంతో ఏడు కిలోమీటర్లు నడిచి వెళ్లి షెట్‌పల్లి నుంచి సరుకులు తెచ్చుకుంటున్నాం. మా కష్టాలను చూసైనా ప్రభుత్వం ఆదివాసీ గ్రామాలకు రేషన్ సరుకులు అందిచాలి.

– మూర్తి, యాపలగూడ, పెంబి(మం)

రేషన్ దుకాణాలు తెరుస్తాం



జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం రేషన్ దుకాణాలు ఏర్పాటు చేస్తుంది. వర్షాకాలంలో ముందస్తుగా మూడు నెలల రేషన్ సరుకులు ఆదివాసీ గూడేల్లో నిల్వ ఉంచి పంపిణీకి ఇబ్బంది రాకుండా చూస్తున్నాం. వారి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– శ్రీధర్, తహసీల్దార్, పెంబి

పరిసరాల శుభ్రతతోనే డెంగీ నివారణ



కుంటాలలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

కుంటాల: పరిసరాల పరిశుభ్రత పాటిస్తే డెంగీ వ్యాధిని నివారించవచ్చని వైద్యురాలు శృతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని వీధుల గుండా ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జ్వరం, తలనొప్పి, వాంతులు, విరోచనాలు, చర్మంపై దద్దుర్లు ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. జేఎల్‌ం అఫీజ్, కార్యదర్శి రాజబాపు, ఎల్‌టీ సంతోశ్, ఆశా వర్కర్లు విజయ, మమత, దేవకి తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో డెంగీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సుగుణ, శివక్రిష్ణ, యాస్మిన్, వనజ, తదితరులు పాల్గొన్నారు.

సోన్: డెంగీ నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో మంగళవారం వైద్యఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి వెంకటేశ్వర్, హెచ్‌ఈవో సత్యనారాయణ, ఏఎస్‌ఎంలు, ఆశావర్కర్లు, కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

దస్తురాబాద్: డెంగీ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యవిస్తరణ అధికారి వేణుగోపాల్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యసిబ్బంది, ఆశావర్కర్లతో ర్యాలీ నిర్వహించారు.

దశలవారీగా గ్రామాల అభివృద్ధి

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి



బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూరు: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి అభివృద్ధి చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కల్యాని, వడ్గాం, జౌల(కె), కుప్టి గ్రామాల్లో వారు పర్యటించారు. కల్యానీ గ్రామంలో అడెల్లి పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.రెండు లక్షలు, బుద్ధవిహార్ నిర్మాణం కోసం రూ.రెండు లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. జౌల(కె), కల్యానీ గ్రామాల్లో రూ.2 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. బోరిగాంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన పంచాయతీ కార్మికుడు రాము కుటుంబాన్ని పరామర్శించారు. బాశెట్టి రాజన్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, కోఆప్షన్ సభ్యులు గోవింద్‌రావు పటేల్, చంద్రకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడాపోటీలు ముగియగా గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. సర్పంచ్ విఠల్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మంగళవారం దేగాంలోని తన నివాసంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కుంటాలకు చెందిన మార్తాండ్‌రావు దేశ్‌పాండేకు రూ.35వేలు, తురాటి గజ్జారాంకు రూ.50వేలు, శృతికి రూ.12,500ల విలువైన చెక్కులను అందజేశారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాత్రి, పోశెట్టి, గజేందర్, మక్బుల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్



కడెం: కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం: కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. మండలంలోని నచ్చన్ఎల్లాపూర్, సారంగపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొడ్డు గంగన్న, రాజిరెడ్డి,బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, రైతుబంధు సమితి కన్వీనర్ జీవన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ సతీశ్ తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని సుర్జాపూర్, బాదనకుర్తి గ్రామాల్లో మంగళశారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభించి మాట్లాడారు. మేడంపెల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ మోహిద్ ప్రారంభించారు. వేర్వేరుగా జరిగిన ఆయా కార్యక్రమాల్లో చెప్యాల అనురాధ, శ్రీనివాస్, రాజునాయక్, వెంకాగౌడ్, శనిగారపు శ్రావణ్, శంకర్, రాజేందర్, నవీన్, ప్రదీప్, గంగన్న, మహిపాల్, ఏపీఎం అశోక్, సీసీ బిక్సింగ్ తదితరులు ఉన్నారు.

మామడ: మండలంలోని పొన్కల్ గ్రామంలో మంగళవారం సెర్ప్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ భూమేశ్వర్ ప్రారంభించారు. కార్యక్రమంలో సెర్ప్ సీసీలు సతీశ్, సంతోష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని పేండ్‌పెల్లి గ్రామంలో మంగళవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ వైస్ చైర్మన్ చాకెటి లస్మన్న ప్రారంభించారు. కార్యక్రమంలో భోజన్న, గంగయ్య, శివ, విజయ్ తదితరులు ఉన్నారు.

మండల సమావేశం మళ్లీ వాయిదా

- కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో ప్రకటన
- ఎమ్మెల్యే ఆదేశాలతో ఎంపీటీసీలు రావడం లేదన్న ఎంపీపీ
- గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



వాయిదా వేస్తున్న ఎంపీడీవో చంద్రశేఖర్

పెంబి: సుమారు ఏడాదిన్నర కాలంగా పెంబి మండల సర్వసభ్య సమావేశం వరుసగా వాయిదా వేస్తున్నారు. దీంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు చర్చకు రాక పరిష్కారానికి నోచుకోవడం లేదు. గత రెండు సమావేశాలు కోరం లేక వాయిదా వేశారు. మూడో సమావేశంలో తీర్మానాలు ఎంపీపీ అమలు చేయడం లేదంటూ ఎంపీటీసీలు బహిష్కరించారు. నాలుగోసారి సమావేశానికి ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరయ్యారు. ఎంపీపీ మాట్లాడక ముందే సమావేశం నుంచి ఎమ్మెల్యేతోపాటు ఎంపీటీసీలు బయటకు వెళ్లిపోయారు. తాజాగా మంగళవారం పెంబి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవిత అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీటీసీలు గైర్హాజరవడంతో కోరం లేక సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

ప్రజలకు ఏం చెబుతారు..?

వరుసగా ఐదు సమావేశాల్లో గ్రామాల్లోని సమస్యలు చర్చించకుంటే ఎలా పరిష్కారమవుతాయని ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ జానుబాయి ప్రశ్నించారు. తాగునీటి సమస్యతోపాటు, రోడ్డు, విద్యుత్ సౌకర్యం లేని గిరిజన గ్రామాలెన్నో ఉన్నాయని.. అక్కడి ప్రజలకు ఏం సమాధానం చెబుతారన్నారు. సమావేశానికి హాజరు కాని అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకే..

ఎమ్మెల్యే రేఖానాయక్ ఆదేశాల మేరకే సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశానికి రాలేదని ఎంపీపీ కవిత ఆరోపించారు. జెడ్పీటీసీ జానుబాయి మాట్లాడుతూ గిరిజన ఎమ్మెల్యే అయి ఉండి గిరిజన ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారం కాకుండా అడ్డు పడుతున్నారన్నారు. సమస్యలు మరిచి ఆస్తులు సంపాదించుకుంటుందని విమర్శించారు.

అమ్మవారికి సారె సమర్పణ



ఆలయంలో సారె సమర్పిస్తున్న భక్తులు

ఖానాపూర్: పట్టణంలోని శ్రీలలిత పరమేశ్వరి ఆలయంలో ఖానాపూర్ ఆర్యవైశ్య, మహిళా సంఘం ఆధ్వర్యంలో భక్తులు లలిత పరమేశ్వరి అమ్మవారికి మంగళవారం సారె సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు కొత్తపల్లి సురేశ్, అధ్యక్షుడు అడిదెల రాజన్న, ఉపాధ్యక్షుడు సట్ల శంకర్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు జితేందర్, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాధవి, గీతారాణి, కోశాధికారి వాసవి, వనిత క్లబ్ అధ్యక్షురాలు మానస, పలువురు అర్చకులు విజయ్, నితీశ్, తదితరులు ఉన్నారు.

‘మతం.. మద్యం ముసుగులో రాజకీయాలు’

కడెం: కేంద్రంలో ప్రధాని మోదీ మత రాజకీయాలు.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మద్యం రాజకీయాలు చేస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నారని ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ ఆరోపించారు. మండలంలోని కొండుకూర్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. మండలంలో పంచాయతీకోటి చొప్పున 28 వాలీబాల్ కిట్లు అందించారు. పాద్దుటూరి సతీశ్‌రెడ్డి, చంద్రయ్య, ప్రభాకర్, బాపురావు, రమేశ్, సునీల్, శ్యామ్‌నేత, గంగాధర్ ఉన్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ పోటీలు



ముధోల్‌లో బహుమతి అందిస్తున్న ఎంపీపీ

భైంసారూరల్: భైంసాలో మండల స్థాయి సీఎం కప్ పోటీలు సాగుతుండగా గెలుపొందిన విజేతలకు మంగళవారం బహుమతులు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి, ఎంఈఓ సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన క్రీడాపోటీల్లో అందకూర్ గ్రామ క్రీడాకారులు ఖోఖోలో, సూర్యపూర్ గ్రామ క్రీడాకారులు వాలీబాల్‌లో, దౌనెల్లి క్రీడాకారులు కబడ్డీలో ప్రథమ స్థానంలో నిలిచారు. రన్నరప్‌లుగా దౌనెల్లి, కల్లూర్, కుంటాల క్రీడాకారులు నిలిచారు. వీరికి మంగళవారం బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. జిల్లా పోటీలకు కబడ్డీలో 10 మంది, వాలీబాల్‌లో 10 మంది, ఖోఖోలో 12 మంది, అథ్లెటిక్స్‌లో ఇద్దరులు పురుషులు, మహిళలు ఎంపికైనట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీపీ అప్క గజ్జారాంయాదవ్, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, తహసీల్దార్ కలీం ఎస్సై హన్మండ్లు, సర్పంచ్‌లు హైమద్, దాసరి కిషన్, నవీన్, లక్ష్మణ్‌పటేల్, సూపరింటెండెంట్ అన్నపూర్ణ, పీడీలు ముఖీం, లక్ష్మీ, మమత తదితరులు ఉన్నారు.

కడెం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ఎంపీపీ అలెగ్జాండర్ బహుమతులు ప్రదానం చేశారు. వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానంలో రాణిగూడ, ద్వితీయ స్థానంలో కడెం, కబడ్డీలో ప్రథమ స్థానంలో అంబారిపేట్, ద్వితీయ స్థానంలో లింగాపూర్, ఖోఖోలో ప్రథమస్థానంలో ఉడుంపూర్, ద్వితీయ స్థానంలో లింగాపూర్, పరుగుపందెంలో సోహెబ్, ముక్తాసిర్‌లకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్నయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పీడీలు క్రాంతి, ఇమ్రాన్, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంతోపాటు ఎంపీడీవో కార్యాలయం ముందు మైదానంలో సీఎం కప్ క్రీడాపోటీలు కొనసాగుతున్నాయి. బుధవారం జూనియర్ కళాశాల మైదానంలో ముగింపు పోటీలు ఉంటాయని ఎంపీడీఓ మల్లేశ్ తెలిపారు.

మామడ: మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో మంగళవారం కబడ్డీలో రాశిమెట్ల జట్టుపై పోతారం జట్టు విజయం సాధించింది. విజేతలకు ప్రశంసాపత్రాలు అందించారు. బుధవారం మండల కేంద్రంలో ఖోఖో, న్యూలింగంపల్లిలో అథెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని.. ఉదయం ఏడు గంటలకు క్రీడాకారులు రిపోర్ట్ చేయాలని ఎంపీడీవో రమేశ్ సూచించారు. ఎంఈఓ ముత్యం, ఎంపీఓ గోవర్ధన్, సూపరింటెండెంట్ లింబాద్రి, ప్రధానోపాధ్యాయుడు నరసింహస్వామి, పీఈటీ నచ్చేందర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్: మండలంలోని వేణువపేట్ వెంగ్వాపేట్ గ్రామంలో మండలస్థాయి సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నారు. దీనికి ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందించారు. ఖోఖోలో బాలికల విభాగంలో ప్రథమ బహుమతి వెంగ్వాపేట్, ద్వితీయ బహుమతి ముజిగి, బాలుర విభాగంలో ప్రథమ బహుమతి వెంగ్వాపేట్, ద్వితీయ బహుమతి రత్నాపూర్‌కాండ్లి, వాలీబాల్‌లో బాలికల విభాగంలో ప్రథమ బహుమతి ముజిగి, ద్వితీయ బహుమతి వెంగ్వాపేట్, బాలుర విభాగంలో ప్రథమ బహుమతి వెంగ్వాపేట్, ద్వితీయ బహుమతి ముతాపూర్ గ్రామ జట్లు గెల్చుకున్నాయి. ఇందులో సర్పంచ్ గంగయ్య, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో సాయిరాం, ఏపీఎం రామకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షులు చంద్రగౌడ్, వీడీసీ చైర్మన్ గంగయ్య, మాజీ సర్పంచ్‌లు నాగభూషణ్, రమేశ్, పలువురు పీఈటీలు భోజన్న, జమున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభమైన సీఎం కప్ క్రీడాపోటీలు మంగళవారం ముగిశాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో 12 జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన క్రీడాకారులకు ఎంపీపీ అయేషాఅఫ్రోజ్‌ఖాన్ మెమోంటోలు, నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు ఎండీ ఖాలీద్, సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ తుకారాం, ఎస్సై సాయి కిరణ్, సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఎల్లమ్మ ఆలయంలో పూజలు

కడెం: మండలంలోని ధర్మాజీపేట్‌లోని రేణుక ఎల్లమ్మను మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధులు అమరవేణి నర్సగౌడ్, మాదాసు స్వామియాదవ్ దర్శించుకున్నారు. గౌడ కులస్తులు వీరిని సన్మానించారు. జిల్లా సంఘటన కార్యదర్శి అఖిల్‌రెడ్డి, గోస్కుల మల్లేశ్, లచ్చాగౌడ్, తిరుపతిగౌడ్, రామస్వామిగౌడ్ ఉన్నారు.

జెడ్పీ సీఈఓకు సన్మానం

నిర్మల్‌రూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయుల జీపీఎఫ్ అకౌంట్లను రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల వారీగా జెడ్పీలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై జిల్లా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పీఆర్టీయూ ఉపాధ్యాయులు జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ సీఈవో సుధీర్, డిప్యూటీ సీఈవో శంకర్‌ను సన్మానించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు, శ్రీనివాస్ ,అరవింద్, మోహన్, భూమారెడ్డి, సంజీవ్, శంకర్ పాల్గొన్నారు.

పీపీకి సన్మానం

నిర్మల్‌టౌన్: జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన కల్వకుంట్ల వినోద్‌రావును ప్రథమ శ్రేణి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీహెచ్ సతీశ్ తన కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. న్యాయవాదులు, నిర్మల్‌రూరల్ సీఐ బి.శ్రీనివాస్, ఎస్సై కె.చంద్రమోహన్ తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ముధోల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ అయేషాఅఫ్రోజ్ ఖాన్ 55 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. తహసీల్దార్ తుకారాం, సర్పంచ్ రాజేందర్, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, ఖాలీద్, పోతన్న, అనిల్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

భైంసారూరల్: మండలంలోని మిర్జాపూర్ గ్రామానికి చెందిన పల్లవికి రూ.47వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. మంగళవారం దేగాం గ్రామంలో మాజీ జెడ్పీటీసీ సూర్యకాంత్‌రెడ్డి చెక్కును బాధిత కుటుంబానికి అందించారు.

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీకి చెందిన దేవేందర్‌కు రూ.20వేలు, దేవన్నకు రూ.28వేలు, పెద్ద సత్తన్నకు రూ.20వేలు, లాస్యకు రూ.20వేలు, సంధ్యకు రూ.8500 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. మంగళవారం గ్రామ పంచాయతీ ఆవరణలో బీఆర్‌ఎస్ నాయకులు నాలం గంగాధర్.. బాధితులకు అందించారు.

ఖానాపూర్ బార్‌కౌన్సిల్ ఎన్నిక

ఖానాపూర్: ఖానాపూర్‌లో ఉన్న అడహక్ కమిటీని పూర్తిస్థాయి కమిటీగా గుర్తించాలని తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం ఖానాపూర్ కోర్టులో ప్రత్యేక సమావేశం నిర్వహించిన న్యాయవాదులు బార్ కౌన్సిల్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సురేశ్, ఉపాధ్యక్షుడిగా ఇమాముద్దీన్, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, సహాయకార్యదర్శిగా గంగన్న, కోశాధికారిగా కిశోర్, గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా రాజశేఖర్, లైబ్రరీ సెక్రెటరీగా వినయ్, ఈసీ సభ్యులుగా ఆసిఫ్, శివ, వెంకటేశ్, కమలాకర్, సురేందర్, రాజలింగంను ఎన్నుకున్నారు. న్యాయవాదులు రాజగంగన్న, కిశోర్, షబ్బీర్, వేణు, రాఘవేంద్ర తదితరులున్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

దిలావర్‌పూర్: మండలంలోని కాల్వ లక్ష్మినరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయం మంగళవారం లెక్కించారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయానికి హుండీ ద్వారా 5.79లక్షలు ఆదాయం వచ్చిందని ఆలయ కమిటీ సభ్యులు చిన్నయ్య, ఆలయ ఈఓ రవికిషన్‌గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు.

వీవోఏల సమ్మెకు మద్దతు

ఖానాపూర్: వీవోఏల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రమేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు నాలుగు మండలాల వీవోఏలు చేపట్టిన దీక్షకు సీపీఐ ఆధ్వర్యంలో మద్దతుగా బైఠాయించారు.

రెవెన్యూ సదస్సులు నిర్వహించాలి

సారంగపూర్: తెలంగాణ ప్రభుత్వం మూడు నెలలకోసారి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలు పరిష్కరించాలని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది సాదిక్ అలీ అన్నారు. మండలంలోని జామ్, ధని, సారంగాపూర్‌లో పర్యటించిన ఆయన రైతులకు ధరణి పోర్టల్‌పై అవగాహన కల్పించారు. ఇటీవల హైకోర్టు ధరణిపై రాష్ట్ర ప్రభుత్వానికి జారీ చేసిన తెలుగు అనువాద ఉత్తర్వు కాపీలను రైతులకు పంపిణీ చేశారు. జామ్‌లో ఉపాధి పనులు చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి భూ సమస్యలు తెలుసుకున్నారు.

ఖానాపూర్: మండలంలోని సత్తన్‌పల్లిలో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధరణి పోర్టల్‌పై హైకోర్టు న్యాయవాది సాదిక్‌అలీ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం హైకోర్టు ధరణిపై రాష్ట్ర ప్రభుత్వానికి జారీ చేసిన ఉత్తర్వుల కాపీలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో విజయానంద్, నాశాని రెడ్డి, శేఖర్, మల్లయ్య, హీరానాయక్, స్వామి తదితరులు ఉన్నారు.